ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.24.01.25 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. డీప్ ఓషన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి మానవ నిర్వహణలో నీటిలో నడిచే సబ్మెర్సిబుల్ వ్యవస్థను చేపట్టడానికి భారత్ సన్నద్ధమవుతోందని కేంద్ర విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు.
2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ముంబైలో నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ **NUCFDC** కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.
3. ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.
4. అమెరికాలో తాత్కాలిక వీసాల మీద అక్రమంగా నివసిస్తున్న తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు వర్తించే ఆ దేశ పౌరసత్వ హక్కును నిరాకరిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను ఒక ఫెడరల్ కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది.

---------------------

**JITENDRA SINGH**

డీప్ ఓషన్ మిషన్‌లో భాగంగా మొట్టమొదటి మానవ నిర్వహణలో నీటిలో నడిచే సబ్మెర్సిబుల్ వ్యవస్థను చేపట్టడానికి భారత్ సన్నద్ధమవుతోందని కేంద్ర విజ్ఞాన

సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రకటించారు. న్యూఢిల్లీలోని పృథ్వీ భవన్‌లో ఈ మిషన్ స్టీరింగ్ కమిటీ రెండవ సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది 500 మీటర్ల వరకు లోతు కోసం రూపొందించిన సబ్మెర్సిబుల్ వ్యవస్థ ప్రారంభం జరుగుతుందని, వచ్చే ఏడాది నాటికి ఈ వ్యవస్థను 6,000 మీటర్ల లోతు వరకు విస్తరించే ప్రణాళికలు రూపొందుతున్నాయని ప్రకటించారు. నీటి అడుగున వనరులను అన్వేషించడం, లోతైన-సముద్ర పర్యావరణ వ్యవస్థల జ్ఞానాన్ని మెరుగుపరచడం  భారతదేశ  నీలి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం డీప్ ఓషన్ మిషన్ లక్ష్యంగా ఉంది.  ఆర్థిక, పర్యావరణ మార్పులతో ముడిపడి ఉన్న  క్లిష్టమైన ఖనిజాలు, అరుదైన లోహాలు, ఇంతవరకు కనుగొనని సముద్ర జీవవైవిధ్య శోధనలు కూడా ఈ మిషన్ లక్ష్యాలుగా ఉన్నాయి. మానవులను అంతరిక్షంలోకి పంపించడమే లక్ష్యంగా ఉన్న గగన్యాన్ అంతరిక్ష కార్యక్రమం, డీప్ ఓషన్ మిషన్ల  సమాంతర పురోగతిని డాక్టర్ సింగ్ ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది  సముద్ర, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాల విషయంలో మన దేశ  పురోగతిని సూచిస్తోందని పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**AMIT SHAH-NUCFDC**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు ముంబైలో నేషనల్ అర్బన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ NUCFDC కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత  "సహకార్ సే సమృద్ధి" పథకం మరింత బలోపేతం చేయడానికి సహకార రంగంలో అనేక

కీలక కార్యక్రమాలు కూడా ప్రారంభిస్తారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కోసం వార్షిక కార్యకలాపాల క్యాలెండర్‌ను కూడా అమిత్ షా విడుదల చేస్తారు. దేశవ్యాప్తంగా కొత్తగా ఏర్పడిన 10 వేల బహుళార్థసాధక సహకార సంఘాలకు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------

**NATIONAL GIRL CHILD DAY**

సమాజంలో బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం భద్రతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకునే ఈ రోజు ప్రతి అమ్మాయిని గౌరవంగా చూసుకోవడం వారు ఎదగడానికి, నేర్చుకోవడానికి అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలను కలిగి ఉండేలా చూసుకోవడం ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. 2015 జనవరి 22న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన బేటీ బచావో, బేటీ పఢావో పథకం ఈ రోజునే ప్రవేశపెట్టారు. బాలికల విద్యను ఆరోగ్యం, భద్రతను ప్రోత్సహిస్తూనే బాలికా భ్రూణహత్యలు, బాల్య వివాహాలు లింగ వివక్ష వంటి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడం ఈ పథకం చొరవ లక్ష్యం. “ఉజ్వలమైన భవిష్యత్తు కోసం బాలికలకు సాధికారత కల్పించడం.” 2025 నేషనల్ గర్ల్ చైల్డ్ డే ఇతివృత్తం గా ఉంది. సమాజంలో వారి పాత్రను గుర్తిస్తూ వారి భవిష్యత్తును నడిపించడానికి తీర్చిదిద్దుకోవడానికి సమాన అవకాశాలను అందించాల్సిన అవసరాన్ని ఈ ఇతివృత్తం నొక్కిచెప్పింది.

**NSD**

-----------------------

**PM GIRL CHILD**

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వంలోని విద్యా, సంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ లాంటి రంగాలు బాలికలను శక్తివంతులను చేయడంలో దృష్టి సారించాయని ప్రధానమంత్రి ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. అదే సమయంలో ఆడ పిల్లల పట్ల వివక్ష లేకుండా చూడాలని తమ ప్రభుత్వం తీర్మానించుకుందని తెలిపారు.

**NSD**

-----------------------

**MAHA KUMBH - DRONE SHOW**

ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో 3 రోజుల అద్భుతమైన డ్రోన్ ప్రదర్శన నేడు ప్రారంభమవుతుంది. సనాతన సంప్రదాయం వారసత్వాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రదర్శించే ప్రత్యేక డ్రోన్ ప్రదర్శనను భక్తులు వీక్షించనున్నారు. ఘనంగా నిర్వహిస్తున్న ఈ డ్రోన్ ప్రదర్శనలో మహా కుంభ్ ఆధ్యాత్మిక నేపథ్యం, భారతీయ సంప్రదాయాలు గురించి ప్రత్యేకమైన రీతిలో తెలియజేసే ప్రదర్శన ప్రధాన ఆకర్షణలగా నిలవనున్నాయి. ఈ ప్రదర్శనను భారత్లో తయారైన 2,500 డ్రోన్‌లతో మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ఒక ప్రత్యేకమైన ఇతివృత్తాన్ని ప్రదర్శిస్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో ఇంత పెద్ద ఎత్తున డ్రోన్ షో నిర్వహించడం ఇదే తొలిసారి.

**NSD**

-----------------------------

**PM KARPURI THAKUR**

పూర్వ బీహార్ ముఖ్యమంత్రి భారత రత్న కర్పూరీ ఠాకూర్  జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం ఠాకూర్ తన యావజ్జీవితాన్ని అంకితం చేశారని ఈ దిశగా అనేక ప్రయత్నాలు చేశారని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. కర్పూరీ ఠాకూర్ జీవితం ఆదర్శాలు దేశంలోని ప్రతి తరానికి స్పూర్తిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**VP - BIHAR**

భారతరత్న కర్పూరి ఠాకూర్ 101వ జయంతి సందర్భంగా బీహార్‌లోని సమస్తిపూర్‌లో జరిగే కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పాల్గొన్నారు. కర్పూరీ ఠాకూర్ నికార్సైన రాజనీతిజ్ఞుడని,దార్శనిక రాజకీయ నాయకుడని, బీహార్ సామాజిక నూతన పునరుజ్జీవానికి అనేక సంస్కరణలు చేపట్టారని ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కడ్ అన్నారు.

**NSD**

-------------------------

**US COURT-CITIZENSHIP ORDER**

అమెరికాలో తాత్కాలిక వీసాల మీద అక్రమంగా నివసిస్తున్న తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు వర్తించే అమెరికా పౌరసత్వ హక్కును నిరాకరిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులను ఒక ఫెడరల్ కోర్టు

తాత్కాలికంగా నిలిపివేసింది. అధ్యక్షుడు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలు రాష్ట్రాల్లో దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా ఈ ఉత్తర్వులు రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ అమెరికా జిల్లా జడ్జి జాన్ కౌనర్ 14 రోజుల పాటు తాత్కాలికంగా అధ్యక్షుడి ఉత్తర్వులను నిలుపుదల చేశారు.

**NSD**

--------------------------

**J&K - DGP**

జమ్మూ  కాశ్మీర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నళిన్ ప్రభాత్ కథువా, దోడా ఉధంపూర్ వ్యూహాత్మక ట్రై-జంక్షన్ వద్ద కార్యనిర్వహణ సంసిద్ధతను అంచనా వేయడానికి బసంత్‌గఢ్‌లోని ఫార్వర్డ్ ప్రాంతాలను సందర్శించారు.  ఈ క్లిష్టమైన ప్రాంతాలలో భద్రతను కొనసాగించడంలో సిబ్బంది అసాధారణమైన అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు దానిని  నిలబెట్టుకోవాల్సిన  ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.  ఈ ప్రాంతంలో శాంతి  స్థిరత్వాన్ని కొనసాగించడానికి మెరుగైన భద్రతా చర్యలను అమలు చేయాలని డిజిపి బలగాలను ఆదేశించారు.

**NSD**

------------------------------

**J&K- SECURITY ARRANGEMENTS**

కాగా కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్ లో గణతంత్ర వేడుకలను ఎటువంటి అవంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మౌలానా ఆజాద్ స్టేడియంలో జరిగే ఈ ఉత్సవానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షత వహించి పోలీసుల గౌరవ వందనం

స్వీకరిస్తారు. ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ముఖ్య అతిథిగా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.

**NSD**

-------------------------

**ASSAM EARTHQUAKE**

గత రాత్రి అస్సాం తోపాటు  అనేక ఈశాన్య రాష్ట్రాలలో 4.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని  నేషనల్ సెంటర్ ఆఫ్ సీస్మాలజీ (ఎన్‌సిఎస్) పేర్కొంది. ఈ భూకంపం గత రాత్రి 12 గంటల యాభై మూడు నిమిషాల సమయంలో సంభవించిందని, భూకంప కేంద్రం మయన్మార్‌లోని భూ ఉపరితలం క్రింద 106 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లుగా తెలిపింది. కాగా ఈ భూకంపం వల్ల ఎటువంటి, ఆస్తి   ప్రాణనష్టం సంభవించలేదు. ప్రకంపనల తీవ్రతను నాగాలాండ్, మణిపూర్ మిజోరమ్‌లతో సహా ఈశాన్య రాష్ట్రాలలోని అనేక ప్రదేశాలలోని నివాసితులు అనుభూతి చెందినట్లు పేర్కొంది.

**NSD**

-------------------------------

**CIA NEW DIRECTOR**

అమెరికా   తదుపరి సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) డైరెక్టర్‌గా జాన్ రాట్‌క్లిఫ్‌ను ఆ దేశ సెనేట్ ఎన్నుకున్నట్లు వైట్ హౌస్ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొంది. ఆయన అధ్యక్షుడు ట్రంప్ మొదటి పదవీకాల సమయంలో చివరి ఎనిమిది నెలలుగా ట్రంప్  నేషనల్ ఇంటెలిజెన్స్ (డిఎన్ఐ) గా పని చేశారు.

**NSD**

--------------------------

**Punjab - Humiliation**

పంజాబ్‌లో తల్లి, ఆమె ముగ్గురు కుమార్తెలను ఫ్యాక్టరీ యజమాని అవమానించిన కేసులో లుధియానా పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. అయితే, ప్రధాన నిందితుడు ఇంకా పరారీలో ఉన్నాడు. కాగా జిల్లాకు చెందిన ఒక బట్టల ఫ్యాక్టరీ యజమాని ఒక తల్లిని ఆమె ముగ్గురు కుమార్తెలను వారిపై మోపిన ఆరోపణలకు శిక్షగా "నేను దొంగను" అని రాసి ఉన్న ప్లకార్డుతో ముఖాలు నల్లగా ఉంచి, బలవంతంగా ఊరేగించారు, వారిలో ఒక మైనర్ బాలిక ఉంది. ఈ సంఘటనకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని పంజాబ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, రాజ్ లాలి గిల్, పంజాబ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కాన్వార్దీప్ సింగ్ వెల్లడించారు. ఈ దిగ్భ్రాంతికరమైన ఘటన తీవ్రమైన బాలల హక్కుల చట్టం ఉల్లంఘనగా పేర్కొన్నారు.

**NSD**

-----------------------------------

**SHUKLA** **MP-I**
**24.01.2025**

**JITENDRA SINGH**

India is gearing up to deploy its first human-operated underwater submersible as part of the Deep Ocean Mission. Union Minister of State for Science and Technology, Dr. Jitendra Singh said that the submersible, designed for a depth of up to 500 meters, is expected to launch this year, with plans to extend its reach to 6,000 meters by next year. The

announcement was made during the second meeting of the Mission Steering Committee at Prithvi Bhawan, New Delhi. The Deep Ocean Mission aims to explore underwater resources, improve knowledge of deep-sea ecosystems, and advance India's blue economy. The mission's objectives include identifying critical minerals, rare metals, and undiscovered marine biodiversity, which have economic and environmental implications. It will also contribute to sustainable fisheries and biodiversity conservation, providing long-term benefits to India's scientific community and economy. Dr. Singh highlighted the parallel progress of the Deep Ocean Mission and the Gaganyaan space program, which aims to send humans to space. This alignment represents India's advancements in both marine and space technology.

**Various Sources/0705**

**SHUKLA MP-I**
**24.01.2025**

**AMIT SHAH - NUCFDC**

Union Home and Cooperation Minister Amit Shah will inaugurate the corporate office of the National Urban Cooperative Finance and Development Corporation (NUCFDC) in Mumbai today. On this occasion, several key initiatives in the cooperative sector will be launched to further strengthen Prime Minister Narendra Modi's vision of "Sehkar Se Samriddhi". Mr Shah will also release the annual calendar of activities for the International Year of Cooperatives 2025, launch training programs for 10,000 newly formed multipurpose cooperative societies across the country, and introduce a ranking framework for primary cooperative societies. Government has approved setting up of an Umbrella Organisation, namely, National Urban Cooperative Finance and Development Corporation (NUCFDC) to address the difficulties being faced by urban cooperative banks in their business. This will help about 1,500 Urban Cooperative Banks (UCBs) with the necessary IT infrastructure and operations. The umbrella organization was directed by RBI to obtain paid-up capital not later than one year from the date of registration i.e. by 8th February, 2025. Mr Shah will launch the training programme of 10,000 newly formed Multipurpose Cooperative Societies, which will enhance the efficiency of these societies by empowering them with necessary

competencies.

**CB/VARIOUS SOURCES/0510**

## NATIONAL GIRL CHILD DAY

National Girl Child Day is being celebrated across the nation today, with a focus on raising awareness about the rights, education, health, and safety of girls in society. Observed annually on 24th January, this day serves as a reminder of the importance of treating every girl with respect and ensuring they have equal opportunities to grow, learn, and thrive. The day also marks the anniversary of Beti Bachao, Beti Padhao scheme launched by Prime Minister Narendra Modi on 22nd January 2015. This landmark initiative aims to address critical issues such as female foeticide, child marriage, and gender discrimination, while promoting girls' education, health, and safety.

The theme for National Girl Child Day 2025 is "Empowering Girls for a Bright Future." This theme emphasize the need to offer girls equal opportunities to lead and shape their future while recognising their role in society.

## ASSAM EARTHQUAKE

An earthquake of magnitude 4.8 hit Assam and several northeastern states last night. However, no damage to properties or loss of life was reported. According to the National Centre of Seismology (NCS), the origin time was 00:53 HRS and the epicenter was located in Myanmar at a depth of 106 kilometers beneath the Earth's surface. Jolt due to the quake was felt by residents in many places of northeastern states including Nagaland, Manipur and Mizoram.

## J&K - DGP

Jammu and Kashmir Director General of Police Nalin Prabhat visited the forward areas of Basantgarh to assess the operational preparedness at the strategic tri-junction of Kathua, Doda, and Udhampur. Akashvani Jammu Correspondent reports that the police chief commended the personnel for their exceptional dedication and hard work in maintaining security in these critical areas. He emphasized the importance of building and sustaining public trust and directed the forces to implement enhanced security measures to ensure peace and stability in the region.

**CIA NEW DIRECTOR**

The United States Senate has voted to confirm former Director of National Intelligence (DNI) John Ratcliffe as the next Central Intelligence Agency (CIA) Director under President Donald Trump. The Upper Chamber yesterday voted 74-25 to approve the nomination of Mr Ratcliffe, who served as Trump's DNI for the last eight months of his first term.

In a social media post, the White House shared the news by saying that John Ratcliffe's confirmation as Director of the CIA marks a significant step in advancing President Trump’s vision to restore America’s strength on the world stage.

**MAHA KUMBH - DRONE SHOW**

A 3-day spectacular drone show will begin today at Maha Kumbh Mela in Prayagraj. The devotees will witness a special drone show, where the heritage of Sanatan tradition will be showcased through modern technology. The main attraction of this grand drone show will be the spiritual story of Maha Kumbh, in which Indian and traditions will be presented in a unique way. The show, featuring 2,500 ‘Made in India' drones, will be held over three days, with each day showcasing a unique theme. These drones will create captivating scenes in the sky at Sangam, depicting the story of Samudra Manthan and the scene of the receipt of Amrit Kalash from the struggle between the gods and the demons. The origin and importance of Kumbh Kalash will also be presented in an attractive manner. This will be the first time that a drone show will be organised on such a large scale at Maha Kumbh Mela in Prayagraj.

**HIMANI RANA** **DP-I**

**24.01.2025**

**PM KARPURI THAKUR**

Prime Minister Narendra Modi today paid tribute to former Bihar Chief Minister Bharat Ratna Karpuri Thakur on his birth anniversary. In a social media post, Mr Modi said that Mr Thakur dedicated his entire life to social justice and made many efforts in this direction. He added that Mr Thakur's life and ideals will continue to inspire every generation of the country.

**BHANU/0910**

**SHUKLA** **DP-I**

**24.01.2025**

**PM GIRL CHILD**

Prime Minister Narendra Modi has extended his greetings on National Girl Child Day. In a social media post, Mr Modi said, the government has focused on sectors like education, technology, skills, healthcare among others which have contributed to empowering the girl child. He added that the government is equally resolute in ensuring that no discrimination happens against the girl child. Mr Modi also reiterated the government's commitment to keep empowering the girl child and ensure a wide range of opportunities for them. He said that the country is proud of the accomplishments of the girl child across all fields and their feats continue to inspire everyone.

**BHANU/0841**

**HIMANI RANA** **DP-II**

**24.01.2025**

**US COURT-CITIZENSHIP ORDER**

In the United States, a federal judge yesterday temporarily blocked President Donald Trump’s executive order denying US citizenship to the children of parents residing in the country illegally or on temporary visas. US District Judge John Coughenour issued a 14-day temporary block, calling it blatantly unconstitutional during the first hearing in a multi-state effort challenging the order.

The 14th Amendment to the Constitution promises citizenship to those born on US soil, a measure ratified in 1868 to ensure citizenship for former slaves after the Civil War. In an effort to curb unlawful immigration, President Trump issued the executive order on Monday just after being sworn in for his second term.

The order will deny citizenship to those born after 19th of February whose parents are in the country illegally or on temporary visas. It also forbids US agencies from issuing any document or accepting any state document recognizing citizenship for such children.

President Trump’s order drew immediate legal challenges across the country, with at least five lawsuits being brought by 22 states and a number of immigrants rights groups. A lawsuit brought by Washington,

Arizona, Oregon and Illinois was the first to get a hearing.

Judge Coughenour has scheduled a hearing on 6th of February to decide whether to block it long term as the case proceeds.

The Department of Justice has said in a statement that it will vigorously defend the President's executive order, which it said correctly interprets the 14th Amendment of the U.S. Constitution. <><><>

**SWATI/IANS/NET/0945**

**HIMANI::DIVYA DP-I 24.01.2025**

**J&K- SECURITY ARRANGEMENTS**

In Jammu and Kashmir, enhanced security arrangements have been put in place and security has been significantly tightened to prevent any disruptions and ensure smooth conduct of Republic Day celebrations on January 26 across the Union Territory. Akashvani Jammu Correspondent reports that the main function will be held at the Maulana Azad Stadium in Jammu, where Lieutenant Governor Manoj Sinha will preside over the ceremony and take the salute and Chief Minister Omar Abdullah will be the chief guest. Extensive deployment of police and paramilitary forces has been ensured, especially along the International Border (IB) and Line of Control (LoC). Senior police officers have personally reviewed security arrangements in sensitive border areas to ensure effective coordination among various agencies. The security forces have intensified frisking and vehicle checks in various districts. To enhance security measures, advanced surveillance technologies, including drones and high-resolution CCTV cameras, have been deployed to monitor the event venues and surrounding areas.

**N. GULSHAN RAINA ,JALANDHAR,MAIL, 1140 HRS.**